PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

# జమీన్‌రైతు

సంపుటి.76 సంచిక.2 14.1.2005 శుక్రవారం 12పేజీలు విడిప్రతి : రూ.3.00

డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు,కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్ టుగేదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బేంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ. 160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్.ఉత్తమ ★ ★ ★ హోటల్

DR UTTHAMA ★★★ HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

# కాంట్రాక్టర్ల వృచ్చు వదలదా?

నీటి పారుదల ప్రాజెక్టులకు టెండర్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని ఎంత మాత్రం మార్చుకోవడం లేదు; న్యాయ స్థానాలు ఎన్ని మొట్టికాయలు వేసినా, పత్రికలు ఎంతగా దుమ్మెత్తి పోస్తున్నా, ప్రతిపక్షాలు విమర్శల జడివాన కురిపిస్తున్నా వారిలో మార్పు రావడం లేదు. నవ్విపోదురు కాక నాకేటి సిగ్గు, నా ఇచ్ఛయే కాక నాకేటి వెరపు అనే ఎంకి పాటను మన ప్రభుత్వాన్ని ఉద్దేశించే వ్రాశాడేమో నండూరి సుబ్బారావు - అనే సందేహం కల్గుతుంది. టెండర్ల విషయంలో ఇప్పటికే హైకోర్టు, సుప్రీం కోర్టులలో ఎంతటి వాదోపవాదాలు, ఎటువంటి వ్యాఖ్యలు వచ్చాయో తెలిసిన సంగతే. న్యాయ స్థానాలలో ఇంత చర్చ జరిగిన తర్వాత ఏ ప్రభుత్వమైనా తాను వేసే ప్రతి అడుగునూ ఆచితూచి వేయడం అవసరం. కానీ అందుకు విరుద్ధంగా జరుగుతున్నాయి పరిణామాలు. ప్రభుత్వం తనకు తానుగా నిర్ణయాలు తీసుకోవడం కాకుండా, నవగ్రహాలుగా భ్రష్టు పట్టిన తొమ్మిది మంది కాంట్రాక్టర్లు ఏమి చెప్తే అది చేస్తుండడం వల్లనే ఈ పరిస్థితి. ఆ కాంట్రాక్టర్లకు కావలసింది - తమ పనులు, తమ లాభం మాత్రమే. ఆ కోణం నుంచి మాత్రమే వారి ఆలోచనలు నడవడంలో వింతా లేదు; విచిత్రమూ కాదు. అయితే ప్రభుత్వ ప్రాధాన్యతలు వేరు. ప్రజలు, ప్రతిపక్షాలు, పత్రికలకు జవాబుదారీ ప్రభుత్వమే తప్ప, కాంట్రాక్టర్లు కారు. ఈ తేడాను విస్మరించడం వల్లనే ఈ టెండర్ల సమస్య ఇంత వివాదాస్పదం అవుతున్నది.

హైకోర్టు తన తొలి తీర్పులో పేర్కొన్న ప్రకారం నవగ్రహాలకు కేటాయించిన పనులను రద్దు చేసి, కొత్తగా టెండర్లు పిలిచి వుంటే చాలా హుందాగా వుండేది. అయితే తమ చేతి వరకు వచ్చిన సొమ్ము నోటికి చేరేలోగా జారిపడి పోతుందనే బాధతో నవగ్రహాలు ప్రభుత్వాన్ని నిలువరించాయి. రెండవ తీర్పు వచ్చే వరకు పనుల రద్దు విషయంలో ఎటువంటి నిర్ణయమూ తీసుకోకుండా ఆపాయి. దానివల్ల సమస్య సుప్రీం కోర్టుకు వెళ్లింది. కోర్టు కేసు అనేది లేకుంటే నవగ్రహ కాంట్రాక్టర్లకు ఈ పాటికి తలా రెండు వేల కోట్ల రూపాయల విలువైన పనులను అప్పచెప్పి వుండేవారు. కేసుల పుణ్యమా అని ఇప్పుడు కొత్తగా మరొక పది మంది కాంట్రాక్టర్లు రంగంలోకి వచ్చారు. ఉన్న పనుల సంఖ్య 30 మాత్రమే. కాంట్రాక్టర్లను వారి మానాన వారిని వదిలి వేస్తే - పోటీపడి ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల ఆదాయం లభిస్తుంది. కానీ పాత కాంట్రాక్టర్లు తొమ్మిది మందికి అది ఇష్టం లేదు. ఎట్లైనా సరే ఈ కొత్త పనుల విషయంలో కూడా సిండికేట్ ఏర్పరిచి, పోటీ లేకుండా పంచుకోవాలన్నది వారి ప్రయత్నం. దానికి ప్రభుత్వ అధికారుల నుంచి సంపూర్ణ సహకారం

**టెండర్లు, ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతి నిర్ణయాన్ని కాంట్రాక్టర్ల ఇష్టాయిష్టాలకు అనుగుణంగా మార్చడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తన గొయ్యి తానే త్రవ్వు కొంటున్నది. వారి లాభం కోసం ప్రాజెక్టుల భవిష్యత్తునే పణంగా పెట్టడం అత్యంత దురదృష్టకరం.**

తరువ 6వ పేజీలో

# అవినీతి మానండి అంటే తిరగబడుతున్నారు మంత్రులు

మంత్రుల పేషీలలోని అవినీతిని అదుపు చేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన చిరు ప్రయత్నం వికటించి, విపరీతార్థాలకు దారి తీస్తున్నది. మంత్రుల పేషీలు అవినీతిమయం అయ్యాయన్న ఆరోపణ మంత్రి వర్గ ప్రమాణ స్వీకారం నాటి నుంచే విన్పిస్తున్నది; దానిపై పత్రికలలో కథలు కథలుగా ప్రచారం జరిగింది. ఒకటి రెండుసార్లు ఈ అంశం క్యాబినెట్ సమావేశాలలో ప్రస్తావించిన ముఖ్యమంత్రి, మంత్రులను సున్నితంగా మందలించారు కూడా. అయితే ఆ మందలింపులు దున్నపోతు మీద వాన వలె వృధా అయిపోయాయి. పరిస్థితి అదుపు తప్పుతుండడంతో ముఖ్యమంత్రి ఆంతరంగికులు కొందరు ఒక పథకం ప్రకారం మంత్రుల పేషీ వ్యవహారాలపై విజిలెన్స్, ఇంటెలిజెన్స్ విచారణలు జరగనున్నట్లు పత్రికలకు సమాచారం అందజేశారు. ఆ సూచన అందుకున్న పత్రికలు, మంత్రుల పేషీలను తూర్పార బట్టేశాయి. ఒక్కొక్క పత్రిక ఒక్కొక్క మంత్రి పేషిని ఎన్నుకుని, అవినీతి వరదలై పారుతున్నదని ప్రచారం చేశాయి. ఆ వార్తలు రాగానే ముఖ్యమంత్రి ఇంటెలిజెన్స్ విచారణకు ఆదేశించారు; ఆయన ఆదేశం అందిన గంట లోపలే పోలీసులు రంగంలోకి దిగారు. ఇటు మంత్రుల పేషీలలోను, అటు పత్రికా కార్యాలయాలలోనూ వారి సందడి కన్పించింది.

ఈ పరిణామాలు మంత్రులకు చిర్రెత్తించాయి. అవమానంతో, ఆగ్రహంతో కుతకుత వుడికి పోతున్నారు వారు. అవినీతి అనేది తమ పేషీలో మాత్రమే వున్నట్లు; మరెక్కడా ఆ వాసనే తగలనట్లు ముఖ్యమంత్రి ప్రచారం చేస్తున్నాడని వాపోతున్నారు వారు. అవినీతి అంశం ప్రధానంగా మైనారిటీ మంత్రులు ఫరీదుద్దీన్, షబ్బీర్ ఆలీ; ఎస్సీ మంత్రులు కోనేరు రంగారావు, గొల్లపల్లి సూర్యారావు వంటి వారిపైనే కేంద్రీకృతమౌతున్నది. ఇంటెలిజెన్స్ అధికారులు కూడా ఆ పేషిలలోనే తమ విచారణలు చేశారు. ఆయా మంత్రుల పిఎలు, పిఎస్‌లను తొలగించాలని ముఖ్యమంత్రి కార్యాలయం సూచనలు అందజేస్తున్నది. ఇదంతా చూస్తుంటే, అవినీతిని నిర్మూలించడానికి కాకుండా, తమను బలి చేయడానికి మాత్రమే జరుగుతున్నదని ఈ మంత్రులు సందేహపడుతున్నారు. అవినీతి అనేది మా

**పేషీలు చక్కదిద్దుకోండి బాబూ అని హితవు చెబితే, మీ పేషీ సంగతి ఏమిటి అని తిరుగు ప్రశ్నలు సంధిస్తున్నారు.**

తరువ 7వ పేజీలో



కోస్తా ప్రాంతాల అన్ని రకాల కట్టడాలకు అనువైనది... అత్యంత పటిష్టమయినది... శక్తి వంతమైనది...

కరోజన్, క్లోరైడ్స్ మరియు సల్ఫేట్ తాకిడి నుండి మీ ఇంటిని సురక్షితంగా కాపాడేది...

పెన్నా సిమెంట్ వారి

సంక్రాంతి శుభాకాంక్షలు

పెన్నా సురక్ష ™

Penna Cement Industries Limited

Plot No. 703, Sriniketan Colony, Road No. 3, Banjara Hills, Hyderabad- 500 034. Phone: 91-40-23353945, 23353950, 23353952

Fax: 91-40-23353951 Website: www.pennacements.com, E.mail: marketing@pennacements.com

## జిల్లా వార్తలు

# ఇదో 'గాలి' పటాల పథకం

దున్నపోతు ఈనిందంటే గాటిలో కట్టెయ్యండి అన్న చందంగా తయారవుతున్నారు జిల్లా విద్యాశాఖాధికారులు. జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ 5, 6 తేదీల్లో పాఠశాలల్లో గాలి పటాల పండుగను నిర్వహించింది. దీని ఉద్దేశం బడి వాతావరణం తెలియని బాల కార్మికులను బడిలో చేర్చడం. ఉద్దే

### ప్రయోజనం శూన్యం

శం అయితే బాగుంది కానీ అది ఆచరణలోకి వచ్చేటప్పటికి నీరుగారి పోతుంది. జిల్లా వ్యాప్తంగా బాలకార్మికులు వేల సంఖ్యలో వున్నారు. ఏ హోటల్, సైకిల్ షాపు, వెల్డింగ్ షాపు చూసినా వాళ్లే కన్పడతారు. అటువంటి వాళ్లను నేరుగా బడికి తీసుకెళ్లి గాలి పటాలు ఇస్తే వాళ్లు బడికి వస్తారా అన్న విషయం జిల్లా విద్యాశాఖాధికారులు ఆలోచించాల్సిన అవసరం వుంది. పిల్లలు బడికి రాకుండా కూలీగా వచ్చే డబ్బు కోసం కార్మికులుగా చేరుతున్నారు. దీనికి వారి కుటుంబ పరిస్థితులే కారణం. వీటిని మార్చవలసిన అధికారులు ఈ విషయాన్ని మాత్రం మర్చిపోయారు. గాలి పటాలతో బాల కార్మికులు బడికి వస్తారన్న పిచ్చి ఆలోచన చేశారు. ఆ కార్యక్రమం అన్నా సక్రమంగా జరిపారా అంటే అదీ లేదు. బుచ్చి మండలంలో 516 మంది బాల కార్మికులున్నారు. బుచ్చిటౌన్‌లో 112 మంది వున్నారు. వారిలో ఎవరినైనా గాలి పటాల పండక్కి పిలిచారా అంటే అదీ లేదు. ఈ పండుగ ఖర్చుగా ఒక్కో స్కూలుకు రెండు వందల రూపాయలుగా ఇచ్చారు. ఈ రకంగా లెక్కిస్తే జిల్లా వ్యాప్తంగా కొన్ని

తొరవ 7వ పేజీలో



నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ రాజశేఖర్, ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్రీధర్, కమీషనర్ ఉమాపతి.

# పోలీసులు ఎంత సలీసయి పోయారు

బుచ్చిరెడ్డిపాళెం పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం సాయంకాలం రెండు గంటల సేపు అవినీతి, లంచాల పురాణ కాలక్షేపం జరిగింది. ప్రేక్షకులు స్టేషన్ సిబ్బంది, రోడ్డు మీద జనం. పురాణ కాలక్షేపం జరిగింది ఎస్‌ఐ మాధవరావు, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు మధ్య. బుచ్చి ఎస్‌ఐ, స్టేషన్ సిబ్బంది మధ్య గత నాలుగు నెలల నుంచి లంచాల రూపంలో వచ్చిన డబ్బును పంచుకొనే విషయమై కోల్డ్‌వార్ జరుగుతుంది. అది ఆదివారం సాయంకాలం బద్దలైంది. ఆ రోజు యదావిధిగా రోల్‌కాల్ అనంతరం కానిస్టేబుల్, ఎస్‌ఐని క్రైమ్, మిగతా డబ్బు పంపకాలలో మాకు అన్యాయం జరుగుతుందని నిలదీశారు. దీంతో కోపం వచ్చిన ఎస్‌ఐ ఆ విషయంలో నీవు ఒక్కడివే మాట్లాడుతున్నావంటూ కానిస్టేబుల్ వైపు చేయి చూపిస్తూ రావడంతో కానిస్టేబుల్ చేయి దించి మాట్లాడు

### బుచ్చిలో లంచాల పురాణం

అన్నాడట. దీంతో వీరిద్దరి మధ్య పెద్ద గొడవ జరిగినట్లు సమాచారం. కానిస్టేబుల్ పెద్దగా అరుస్తూ నాలుగు నెలల నుంచి దొంగ కార్ల ముఠా దగ్గర 60వేలు, కిడ్నాప్ అయిన పిల్లల కేసులో 12వేలు, మోటారు కోసం అని రేబాలకు చెందిన వ్యక్తి నుంచి 5వేలు; ఇలా నాలుగు లక్షలు లంచాల రూపంలో వచ్చిన చిట్టా చదవడంతో స్టేషన్ సిబ్బంది నోరెళ్ల బెట్టారు. అలాగే రైటర్ జనార్ధన్‌ని సెంట్రీ ఎక్కనీకుండా ఎస్‌ఐ తన వసూళ్లకు వాడుకొంటున్నాడని, స్టేషన్‌లో పనిచేసే వారు 24 గంటలు పనిచేస్తున్నారు. ఎస్‌ఐ కింద మోచేతి నీళ్లు తాగుతూ తమ మీద పెత్తనం చలాయిస్తున్నారని సిబ్బంది నిలదీశారు. దీంతో పరిస్థితి అదుపు తప్పి పోతుందనే ఉద్దేశంతో ఎఎస్‌ఐ, రిసెప్షనిస్ట్ ఈ గొడవను సర్దుబాటు చేశారని వినికిడి. ఇంటి

తొరవ 12వ పేజీలో

# వంటేరు ఎటుపోతారు

కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి వైఖరితో కావలి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అయోమయంతో కొట్టుమిట్టాడుతున్నారు. తెలుగుదేశం పార్టీ నుంచి బయటికి వచ్చిన వంటేరు వేణుగోపాలరెడ్డి తరచూ కావలి నియోజక వర్గంలో పర్యటిస్తూ తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్న

### అర్థం కాని ప్రశ్న

తన అనుచరులతో సమావేశాలు నిర్వహిస్తూ తామంతా ఒక్కటిగా వుండాలని పిలుపునిస్తున్నారు. అంతేగాకుండా దేశం పార్టీ అధిష్టానాన్ని జిల్లా స్థాయి, స్థానిక నాయకులపై విమర్శలు గుప్పిస్తూ విరుచుక పడుతున్నారు. మరోవైపు స్థానిక నాయకులు జానకిరామ్, కేతిరెడ్డి రామకోటారెడ్డి వంటి వారు వంటేరు పార్టీలోకి వచ్చే అవకాశమే లేదని అతని వైఖరి వల్లనే పార్టీకి ఈ దుస్థితి దాపురించిందని తీవ్రంగా విమర్శిస్తున్నారు. దీనితో ఎవరితో వుంటే ఎలాంటి సమస్య ఎదురవుతుందోనని కార్యకర్తలు భయపడి పోతున్నారు. నిజంగా పార్టీలో వుంటూ పార్టీ నుంచి బయటికి వెళ్లిన వంటేరుతో గ్రూపు కట్టి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్న పాలడుగు రంగారావు, వెంకురెడ్డి, బలరామిరెడ్డి, ఘంటా నరసింహాలు వంటి వారి మీద క్రమశిక్షణ చర్య తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటంటున్నారు. నాయకులే ఉదాసీనంగా వ్యవహరించే సమయంలో కార్యకర్తలు, స్థానిక నాయకులు వంటేరు గ్రూపులో తిరిగితే తప్పేంటని మరికొందరు ప్రశ్నిస్తున్నారు.

తొరవ 8వ పేజీలో




శ్రీమతి దొడ్ల వెంకట శేషమ్మ గారు

| జననం | మరణం |
|---|---|
| 14.02.1924 | 04.01.2005 |

# ఉత్తరక్రియలు...

ఆప్యాయత, అనురాగం మూర్తీభవించిన మా యింటి వెలుగు
మరణానంతరం నేత్రదానం గావించి ఇద్దరికి దృష్టి ప్రసాదించిన అమృతమూర్తి

## శ్రీమతి దొడ్ల వెంకట శేషమ్మ గారు

04.01.2005 తేది మంగళవారం పరమపదించారు.
ఆమె పవిత్ర ఆత్మకు శాంతిని ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తూ,
శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

### ఉత్తరక్రియలు

తేది 20.1.2005తేది గురువారం ఉదయం 10.00 గం॥లకు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెంలోని మా స్వగృహము నందు జరుగును.

భర్త
**దొడ్ల చిన్నబ్బాయిరెడ్డి** (బేబిరెడ్డి)

కుమారులు - కోడళ్లు : **దొడ్ల లక్ష్మీనారాయణరెడ్డి - సౌజన్య**
**దొడ్ల వరదారెడ్డి - డా॥ అమృత**
**దొడ్ల రాజగోపాల్‌రెడ్డి - ఉష**

కుమార్తె - అల్లుడు : **బెజవాడ సుబ్బలక్ష్మి - శ్రీకృష్ణారెడ్డి**

మనుమలు, మనుమరాళ్లు : **అశోక్, అనిష్, విక్రమ్, విశాల్, ఉదయ్, సునీల్, కార్తీక్, కిశోర్, పవిత్ర, సుప్రియ, గీత, గాయత్రి, స్మిత, శ్వేత, షమాలి, ఉమ**

